## సిఎం రిలీఫ్ ఫండ్ అక్రమాల కేసులో నలుగురు అరెస్టు

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

రాష్ట్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్‌ల పంపిణీలో అక్రమాలు జరిగినట్లు ఎసిబి ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది. తప్పుడు పేర్లు, పత్రాలతో సిఎంఆర్ఎఫ్ నిధులను దిగమింగిన కేసులో ఎసిబి నలుగురిని బుధవారం అరెస్టు చేసింది. సచివాలయంలో సిఎంఆర్ఎఫ్‌లో సబార్డినేట్లుగా పనిచేస్తున్న చదలవాడ సుబ్రమణ్యం, సోకా రమేష్, ఓ ఎమ్మెల్యే ప్రైవేట్ పిఎ ధనరాజు అలియాస్ నాని, ఒంగోలుకు చెందిన మురళీకృష్ణను ఎసిబి అధికారులు అరెస్టు చేశారు. సిఎంఆర్ఎఫ్ లాగిన్ ఐడి, పాస్‌వర్డులను సేకరించి ఫోర్జరీ పత్రాలు, తప్పుడు క్లెయిమ్స్‌తో నిధులు దిగమింగినట్లు ఎసిబి గుర్తించింది. ఇప్పటి వరకూ 88 ఫైళ్లలో అక్రమాలను గుర్తించారు. గుర్తించిన ఫైళ్లలో రూ.కోటికి పైనే అక్రమ లావాదేవీలు బ్యాంకు అకౌంట్ల ద్వారా జరిగినట్లు గుర్తించారు. ఏడెనిమిదేళ్లుగా సిఎంఆర్ఎఫ్ నిధులు గోల్‌మాల్ జరిగినట్లు ఎసిబి ప్రాథమిక దర్యాప్తులో నిర్ధారించింది.

## లాసెట్‌కు 84.22 శాతం హాజరు

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

లా కోర్సుల్లో ప్రవేశాలు నిర్వహించే లాసెట్ ప్రశాంతంగా ముగిసింది. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం నిర్వహించిన లా సెట్‌కు 84.22 శాతం హాజరైనట్లు కన్వీనరు ఎన్‌బి చంద్రకళ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మొత్తం 3 విభాగాల్లో 15,261 మంది దరఖాస్తు చేసుకోగా, 12,853 మంది విద్యార్థులు హాజరైనట్లు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 66 కేంద్రాల్లో ఈ పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు.

# 'పంచాయతీ'ని తలపించింది

- విద్యా కమిటీ ఎన్నికల సందర్భంగా ఘర్షణలు, రాళ్ల దాడులు
- పలువురికి గాయాలు, ఆస్పత్రి పాలు,
- పరస్పరం కేసులు నమోదు
- కొన్నిచోట్ల వైసిపి గ్రూపుల బాహాబాహీ



తూర్పుగోదావరి జిల్లా ఏలేశ్వరం మండలం తిరుమాలిలో ఘర్షణ పడుతున్న వైసిపి, టిడిపి మద్దతుదారులు

**ప్రజాశక్తి- యంత్రాంగం**

స్కూల్ కమిటీ చైర్మన్ ఎన్నికలు కొన్ని జిల్లాల్లో పంచాయతీ ఎన్నికలను తలపించాయి. రాజకీయ రహితంగా ఈ ఎన్నికలు జరగాల్సి ఉండగా వైసిపి, టిడిపి నాయకుల జోక్యంతో ఘర్షణలు, వివాదాలు, రాళ్ల దాడులు చోటు చేసుకున్నాయి. దీంతో, పలువురికి గాయాలయ్యాయి. కొన్నిచోట్ల ఎన్నికలు వాయిదా పడ్డాయి. కొన్నిచోట్ల వైసిపి గ్రూపుల మధ్య వివాదాలు బట్టబయలయ్యాయి. అనంతపురం జిల్లా శింగనమల మండలం ఇరువెందులలో విద్యాకమిటీ చైర్మన్‌గా రవిపై కుళ్లాయప్ప రెండు ఓట్ల తేడాతో గెలుపొందాడు. ఓటమిని జీర్ణించుకోలేని రవి గ్రూపు ఎన్నిక అనంతరం ఘర్షణకు దిగింది. కుళ్లాయప్ప గ్రూపు కూడా ప్రతిఘటించడంతో పరస్పరం రాళ్లు రువ్వుకున్నారు. రవి తలకు గాయమవడంతో ఆస్పత్రికి తరలించారు. రవి, కుళ్లాయప్ప ఇందరూ వైసిపికి చెందిన వారు కావడం గమనార్హం. ఇదే మండలంలోని జలాలపురం గ్రామంలో చిన్నపాటి ఘర్షణ చోటుచేసుకోవడంతో అధికారులు ఎన్నికను వాయిదా వేశారు. సోమందేపల్లి మండలం ఈదులబల్లాపురం గ్రామంలో అధికారులు ఏకపక్షంగా వ్యవహరించారంటూ తల్లిదండ్రులు కొంతమంది ఆందోళనకు దిగారు. బుక్కరాయసముద్రం మండలం దయ్యాలకుంట పల్లి గ్రామంలో కమిటీ చైర్మన్ ఎన్నిక ధ్రువీకరణ పత్రాన్ని ఆ గ్రామ సర్పంచ్ చించివేయడంతో ఉద్రిక్తత నెలకొంది. సమస్య తీవ్ర రూపం దాల్చకుండా పోలీసులు చర్యలు తీసుకున్నారు. కడప జిల్లా దువ్వూరు మండలం గుడిపాడులో వైసిపిలోని రెండు గ్రూపులు పరస్పరం దూషించుకోవడంతో పంచాయితీ పోలీస్ స్టేషన్‌కు చేరింది. ఎన్నిక వాయిదా పడింది. కమలాపురం మండలం పెద్దచెప్పలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చైర్మన్ ఎన్నిక సందర్భంగా వైసిపి, టిడిపి గ్రూపుల మధ్య ఘర్షణ చోటు చేసుకోవడంతో పోలీసులు రంగప్రవేశం చేసి సర్ది చెప్పారు. చాపాడు మండలం పెద్దచీపాడు దళితవాడలో ఉద్రిక్తత నెలకొంది. టాస్ ద్వారా చైర్మన్ పదవిని వైసిపి దక్కించు కుంది.

తూర్పుగోదావరి జిల్లా ఏలేశ్వరం మండలం తిరుమాలి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల, రమణయ్యపేట శివారు మార్కండేయపురం ఎలిమెంటరీ పాఠశాలల విద్యాకమిటీ ఎన్నికల సందర్భంగా ఘర్షణలు జరిగాయి. దీంతో, ఆ మూడు చోట్ల ఎన్నికలు వాయిదాపడ్డాయి. నామినేషన్లు వేసేందుకు వెళ్లే క్రమంలో టిడిపి, వైసిపి మద్దతుదారులు పరస్పర దూషణలు, వాగ్వావాదాలకు దిగారు. ఇవి శృతిమించడంతో పరస్పర దాడులకు దిగారు. పోలీసులు ఇరు గ్రూపులనూ చెదరగొట్టారు.

ప్రకాశం జిల్లా వెల్లంపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల కమిటీ ఎన్నిక సందర్భంగా ఇరుగ్రూపుల వారు రాళ్ల దాడికి పాల్పడ్డారు. ఒక గ్రూపు నాయకుడి ఇంటిపై మరో గ్రూపునకు చెందిన వారు రాళ్లు, గొడ్డలి విసిరారు. ఈ ఘర్షణలో పలువురికి గాయాలయ్యాయి. పరస్పరం ఫిర్యాదులతో ఇరుగ్రూపులపై పోలీసులు కేసు నమోదు చేశారు. శింగరాయకొండ మండలం ఊళ్లపాలెం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యా కమిటీ ఎన్నిక సందర్భంగా వైసిపిలోని రెండు గ్రూపులు బాహాబాహీకి దిగాయి. దీంతో, ఇద్దరు ఆసుపత్రిపాలయ్యారు. పాకల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యాకమిటీ ఎన్నిక సందర్భంగా వైసిపి గ్రూపుల మధ్య తోపులాట జరిగింది.

### రాజకీయ ప్రమేయంతో
## భూవివాదం జటిలం

- అక్బర్ కుటుంబం ఆత్మహత్యాయత్నం
- న్యాయం చేయలేని స్థితిలో అధికార యంత్రాంగం!

**ప్రజాశక్తి- చాగలమర్రి (కర్నూలు జిల్లా)**

రాజకీయ నాయకుల జోక్యంతో కడప జిల్లా దువ్వూరు మండలానికి చెందిన ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి, చాగలమర్రి గ్రామానికి చెందిన అక్బర్ బాషా కుటుంబం మధ్య భూ వివాదం ముదిరింది. దీంతో, అక్బర్ కుటుంబం ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అక్బర్ బాష భార్యకు ఆమె మేనత్త కడప జిల్లా దువ్వూరు మండలం ఎర్రబల్లె గ్రామంలో దాన విక్రయం కింద పదేళ్ల క్రితం ఒకటిన్నర ఎకరా పొలం రిజిస్టర్ చేయించారు. రెండేళ్ల క్రితం జొన్నవరం రామలక్ష్మిరెడ్డికి అదే పొలాన్ని అక్బర్ అత్త విక్రయించారు. తనకు ఇచ్చిన భూమిని ఎలా అమ్ముతారని అక్బర్ భార్య కోర్టుకు వెళ్లారు. ఈ వ్యవహారం కోర్టులో నడుస్తోంది. కోర్టులో కేసు విత్‌డ్రా చేసుకోవాలని, లేకపోతే చంపుతామని దువ్వూరు సిఐ కొండారెడ్డి, వైసిపి నాయకులు ఇరగంరెడ్డి తిరుపాల్‌రెడ్డి కుటుంబ సభ్యులు అక్బర్ బాషను బెదిరించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి కలగజేసుకుని 48 గంటల్లోపు తమకు న్యాయం చేయకపోతే కుటుంబమంతా మూకుమ్మడిగా ఆత్మహత్య చేసుకుంటామని సోషల్ మీడియా ద్వారా అక్బర్ బాష ఈ నెల తొమ్మిదిన సెల్ఫీ విడుదల చేశారు. దీనిపై ముఖ్యమంత్రి కార్యాలయం స్పందించింది. కడప ఎస్‌పి కలగజేసుకుని కేసును పరిష్కరించాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. ఈ నేపథ్యంలో అక్బర్ బాషను ఎస్‌పి పిలిపించి వారంలోపు కేసును పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మైదుకూరు సిఐని సస్పెండ్ చేశారు. మరుసటి రోజు వైసిపి నాయకులను, అక్బర్‌బాష కుటుంబ సభ్యులను పిలిపించి మధ్యవర్తితో ఒప్పందపత్రాలు రాయించుకున్నారు. రూ.4.5 లక్షలు భూమి కొన్నవారికి ఇవ్వాలని, అక్బర్ అత్తను చూసుకునే వారు లేనందున ఆమెకు రూ.5 లక్షలు ఇవ్వాలని, పైఖర్చులు అన్నీ కలుపుకుని రూ.10 లక్షలు సిద్ధం చేసుకుని రమ్మని ఒప్పందం చేసుకున్నారు. ఒప్పందం మేరకు అక్బర్ బాష డబ్బు సిద్ధం చేసుకుని నాలుగు రోజులు గడిచినా ఎవరూ స్పందించలేదు. మధ్యవర్తులైన వైసిపి నాయకులతో అక్బర్ మాట్లాడితే 'భూమి ఇచ్చేది లేదు. దిక్కున్న చోట చెప్పుకో' అని తిరిగి బెదిరించారు. దీంతో, తమకు న్యాయం జరగదనే బెంగతో అక్బర్ కుటుంబం ఈ నెల 20వ తేదీ రాత్రి 9.30 గంటలకు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. అక్బర్‌బాషా, ఆయన భార్య ఖాశింబీ, కూమార్తెలు ఆసీన్, ఆసిఫా పురుగు మందు తాగారు. ప్రస్తుతం వారు ప్రొద్దుటూరులోని ఓ ప్రయివేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతు న్నారు. అక్బర్ బాష, ఒక కూతురు పరిస్థితి ఇప్పటికీ కోలుకోలేదు.

**న్యాయం జరిగే వరకు పోరాడుతాం**

వైసిపి నాయకులు మాట నిలుపుకోకపోవడంతో మనస్తాపానికి గురై అక్బర్ కుటుంబం పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసింది. అక్బర్ ఆస్పత్రి ఖర్చులు ప్రభుత్వమే భరించాలి. రూ.10 లక్షల అగ్రిమెంట్ లేకుండా అక్బర్‌కు సంబంధించిన ఆస్తిని అక్బర్‌కు చెందేటట్లు చేయాలి. అక్బర్ కుటుంబానికి న్యాయం చేసే వరకు పోరాడుతాం.

**- మౌలానా ముస్తాక్ అహ్మద్,**
**లౌకిక రాజ్యాంగ పరిరక్షణ వేదిక రాష్ట్ర కన్వీనర్**

## సిఆర్‌టిలను రెన్యువల్ చేయాలి

### జీతాల సమస్యలు పరిష్కరించాలి : పిడిఎఫ్ ఎమ్మెల్సీలు

**ప్రజాశక్తి-అమరావతి బ్యూరో**

గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల సిఆర్‌టిలను 10 రోజుల విరామంతో 12 నెలల జీతాల చెల్లింపు, రెన్యువల్ చేస్తూ ఉత్తర్వులు ఇప్పించాలని పిడిఎఫ్ ఎమ్మెల్సీలు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఆర్థిక శాఖ హెచ్‌ఆర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న శశిభూషణ్‌ను ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, ఐ.వెంకటేశ్వరరావు సచివాలయంలో బుధవారం కలిసి వినతిపత్రం అందజేశారు. సోషల్ వెల్ఫేర్ ఉపాధ్యాయుల బదిలీలకు ఆర్థిక శాఖ ఆమోదం తెలియజేయాలని కోరారు. ఉపాధ్యాయుల అంతర్ జిల్లా బదిలీల ఫైల్ త్వరితగతిన క్లియర్ చేయడానికి చర్యలు తీసుకోవాలని విద్యాశాఖ జాయింట్ సెక్రటరీని కోరారు. శ్రీకాకుళం జిల్లాలో ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు విధుల్లో చేరిన డిఎస్‌సి-2002కు చెందిన 39 మంది హిందీ పండిట్లకు 22 నెలల నుంచి పెండింగ్ జీతాల చెల్లింపునకు సంబంధించి, నియామకాలకు ఫైనాన్స్ క్లియరెన్స్ ఇప్పించాలని ఆర్థిక శాఖ కార్యదర్శి కెవి సత్యనారాయణకు విజ్ఞప్తి చేశారు. తూర్పుగోదావరి జిల్లా సోషల్ వెల్ఫేర్ ఉపాధ్యాయులకు ఆగస్టు జీతాలు చెల్లించాలని కోరారు. డిగ్రీ కళాశాలల అధ్యాపకుల బదిలీల్లో ఉద్యోగ విరమణ రెండేళల్లోపు ఉన్నవారికి రిక్వెస్ట్ బదిలీలకు అనుమతించాలని ఉన్నత విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సతీష్‌చంద్రను కోరారు.

# కర్నూలు కలెక్టరేట్ ఎదుట ధర్నా

**ప్రజాశక్తి - కర్నూలు కలెక్టరేట్**




మాట్లాడుతున్న పట్టణ పౌర సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు పుల్లారెడ్డి

రాష్ట్రంలో పెంచిన ఇంటి పన్నులు, విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని డిమాండ్ చేస్తూ బుధవారం కర్నూలు కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టారు. పట్టణ పౌర సంక్షేమ సంఘం ఆధ్వర్యాన జరిగిన ధర్నాలో రాష్ట్ర కమిటీ సభ్యులు యిరిగినేని పుల్లారెడ్డి, సీనియర్ న్యాయవాది నాగేంద్రనాథ్ మాట్లాడుతూ కరోనా కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవాల్సిన ప్రభుత్వం చెత్తపై పన్ను, ఆస్తి విలువ ఆధారంగా ఇంటి పన్ను పెంచడం బాధాకరమన్నారు. వార్డు సచివాలయాల ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామని చెబుతున్న ప్రభుత్వం భారాలు వేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఊరూరా తిరిగి ఇంటి పన్నులు, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని నమ్మించి నేడు భారాలు మోపుతున్నారని విమర్శించారు. ప్రైవేటు విద్యాసంస్థల అసోసియేషన్ సలహాదారుడు వాసుదేవయ్య, బిల్డింగ్ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ జిల్లా కోఆర్డినేటర్ నీలకంటేశ్వరరెడ్డి, నౌషాద్ బాష మాట్లాడుతూ వ్యాపారాలు, వాణిజ్య సంస్థలు మూతపడి కార్మికులు ఉపాధి కోల్పోయారని తెలిపారు. ఇంటి పన్నులు, విద్యుత్ ఛార్జీలను తగ్గించకపోతే రాబోయే రోజుల్లో పెద్దఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది నాగ లక్ష్మిదేవి, సిటిజన్ ఫోరం ప్రసాద్‌శర్మ, వివిధ అసోసియేషన్ల నాయకులు సాయిలు, శ్రీనివాసులు, రవీంద్ర, రామకృష్ణ పాల్గొన్నారు.

## ఆన్‌లైన్‌లో శ్రీవారి దర్శన టికెట్లు

**ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో**

తిరుమల శ్రీవారి దర్శనానికి సర్వ దర్శన టికెట్లను ఈ నెల 25 నుంచి ఆన్‌లైన్‌లో విడుదల చేస్తున్నట్లు టిటిడి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి తెలిపారు. 26వ తేదీ నుంచి అక్టోబరు 31 వరకు రోజుకు 8 వేల టోకెన్లు ఆన్‌లైన్‌లో విడుదల చేయనున్నామని, ఇవి అందుబాటులోకి వచ్చిన తర్వాత తిరుపతిలో ఆఫ్‌లైన్ టోకెన్ల జారీని నిలిపివేయనున్నామని పేర్కొన్నారు. అక్టోబర్ నెలకు సంబంధించిన ప్రత్యేక ప్రవేశ దర్శనం రూ.300 టికెట్లను 24వ తేదీ ఉదయం తొమ్మిది గంటలకు ఆన్‌లైన్‌లో విడుదల చేస్తామని తెలిపారు. దర్శనానికి వచ్చే యాత్రికులు రెండు డోసుల వ్యాక్సిన్ పూర్తయిన సర్టిఫికెట్, లేకుంటే కరోనా నెగిటివ్ సర్టిఫికెట్ తప్పనిసరిగా తీసుకురావాలని పేర్కొన్నారు.

# దళితుల విద్యుత్ కనెక్షన్లు కట్



రహదారిపై బైఠాయించిన దళితులు

- నిరసనగా బాధితుల ఆందోళన
- దిగొచ్చిన అధికారులు

**ప్రజాశక్తి- ఏర్పేడు (చిత్తూరు జిల్లా)**

విద్యుత్ బకాయిలు చెల్లించి తీరాల్సిందేనంటూ విద్యుత్ అధికారులు నిర్దాక్షిణ్యంగా దాదాపు 250 మంది దళితుల కనెక్షన్లు కట్ చేశారు. బకాయిలు చెల్లిస్తేనే విద్యుత్ కనెక్షన్ పునరుద్ధరిస్తామని మొండిగా చెప్పడంతో తమవల్ల కాదంటూ రహదారిపై దళితులు బైఠాయించి నిరసన తెలిపారు. దీంతో, అధికారులు దిగొచ్చి కనెక్షన్లను పునరుద్ధరించారు. ఈ ఘటనలు ఏర్పేడు మండలం కందాడు దళితవాడలో బుధవారం చోటు చేసుకుంది. బాధితుల కథనం ప్రకారం... గత టిడిపి ప్రభుత్వ హయాంలోని విద్యుత్ బకాయిలు చెల్లించలేదంటూ విద్యుత్ శాఖ అధికారులు కందాడు దళితుల ఇళ్లకు విద్యుత్ కనెక్షన్లు కట్ చేశారు. వీరంతా కూలి పనులపై ఆధారపడి బతుకుతున్న నిరుపేదలు. వారి పేరుతో వేలకు వేలు విద్యుత్ బిల్లులు బకాయిలు ఉన్నాయనేది విద్యుత్ అధికారుల వాదన. తాము వాడుతున్నది ఓ ఫ్యాన్, ఓ బల్బు అయితే అంత మొత్తంలో బకాయిలు ఎలా ఉంటాయని, గత ప్రభుత్వ హయాంలో ఉచితంగా కరెంట్ ఇస్తామని చెప్పారని దళితులు వాపోయారు. అధికారుల చర్యను నిరసిస్తూ శ్రీకాళహస్తి-పాపానాయుడుపేట మెయిన్ రోడ్డుపై ఆందోళనకు దిగారు. వీరి ఆందోళనకు సిపిఎం నాయకులు కె.రంగయ్య, కె.వెంకటేశ్వరరావు మద్దతు పలికారు. గత ప్రభుత్వం దళితులకు 150 యూనిట్లు ఉచితంగా విద్యుత్‌ను అందించిందని, పాత బకాయిల పేరుతో దళితులను వేధించడం సరికాదని అన్నారు. రెండేళ్లుగా కరోనా నేపథ్యంలో కుటుంబం గడవడమే కష్టంగా ఉంటే, ఇప్పుడు బకాయిల పేరుతో విద్యుత్ కనెక్షన్ తొలగించడం అన్యాయమని పేర్కొన్నారు. సర్పంచ్ కందాటి శ్రీదేవి మాజీ సర్పంచ్, వైసిపి సీనియర్ నాయకులు కె.వి.రాఘవరెడ్డి దృష్టికి విషయం తీసుకెళ్లారు. ఆయన విద్యుత్ ఉన్నతాధికారులతో మాట్లాడి విద్యుత్ కనెక్షన్లను పునరుద్ధరింపజేశారు. దీంతో, దళితులు ఆందోళన విరమించారు.

## ఎల్ఐసి ఐపిఒలో విదేశీ ఇన్వెస్టర్లకు ఎర్రతివాచీ..!

### 20 శాతం వాటా కేటాయింపు

**న్యూఢిల్లీ :** ప్రభుత్వ రంగ సంస్థ లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఎల్ఐసి) ఇన్షియల్ పబ్లిక్ ఆఫర్‌లో కేంద్ర ప్రభుత్వం విదేశీ సంస్థాగత మదుపర్లకు 20 శాతం వాటా కొనుగోలుకు అవకాశం ఇవ్వనుందని తెలుస్తోంది. ఇదే విషయాన్ని బుధవారం ఓ ఉన్నతాధికారి తెలిపారని రాయిటర్స్ పేర్కొంది. ఈ మెగా ఐపిఒ ద్వారా మోడీ ప్రభుత్వం రూ.90వేల కోట్ల విలువ చేసే ఎల్ఐసి వాటాలను మార్కెట్ శక్తులకు విక్రయించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రయివేటు బీమా కంపెనీల్లో 74 శాతం, ప్రభుత్వ రంగ బ్యాంక్‌ల్లో ఇప్పటి వరకు 20 శాతం వాటా కొనుగోలుకు విదేశీ పెట్టుబడిదారులకు పరిమితి ఉంది. కాగా ఎల్ఐసి చట్టంలో విదేశీ పెట్టుబడిదారులకు అవకాశం లేదు. దీన్ని మార్చనున్నారని తెలుస్తోంది. ఈ ఐపిఒలో చైనా ఇన్వెస్టర్లను నిషేధించే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తుందని సమాచారం. మరో ఐదేళ్లలో ఇంత పెద్ద ఐపిఒ రాకపోవచ్చని ఓ మర్చంట్ బ్యాంకర్ తెలిపారు. ఈ ఐపిఒ కోసం ఎస్‌బిఐ కాపిటల్ మార్కెట్, జెఎం ఫైనాన్సియల్, యాక్సిస్ కాపిటల్, బిఒఎఫ్ఎ సెక్యూరిటీస్, జెపి మోర్గాన్ ఇండియా, ఐసిఐసిఐ సెక్యూరిటీస్, కొటాక్ మహీంద్రా కాపిటల్ తదితర సంస్థలను లీడ్ మేనేజర్లు, సలహాదారులుగా దీపమ్ నియమించింది.

## అమెజాన్ లీగల్ ఖర్చులు రూ.8,500 కోట్లు

- నాలుగేళ్లలో భారత్‌లో వ్యయం

**న్యూఢిల్లీ :** అమెరికన్ ఇ-కామర్స్ కంపెనీ అమెజాన్ భారత్‌లో తన వ్యాపార న్యాయ సంబంధిత కేసుల కోసం వేల కోట్లు ఖర్చు పెట్టినట్లు తెలిపింది. గడిచిన 2018-20 మధ్య కాలంలో లీగల్ ఖర్చుల కింద రూ.8546 కోట్లు (1.2 బిలియన్ డాలర్లు) వ్యయం చేసినట్లు అమెజాన్ తన పబ్లిక్ ఖాతాల్లో వెల్లడించింది. 2018-19లో రూ.3,420 కోట్లు, 2019-20లో రూ.5,126 కోట్ల చొప్పున ఖర్చు చేసినట్లు తెలిపింది. ఈ బహుళజాతి కార్పొరేట్ దిగ్గజం భారత్‌లో అమెజాన్ ఇండియా లిమిటెడ్, అమెజాన్ రిటైల్ ఇండియా, అమెజాన్ సెల్లర్ సర్వీసెస్, అమెజాన్ ట్రాన్స్‌పోర్టేషన్, అమెజాన్ హోల్‌సేల్, అమెజాన్ ఇంటర్నెట్ సర్వీసెస్ పేర్లతో ఆరు కంపెనీలను కలిగి ఉంది. ఈ కంపెనీలు ఎదుర్కొం టున్న న్యాయ సమస్యల పరిష్కారానికి వేల కోట్లు వెచ్చించడం అనేక అనుమానాలకు దారి తీస్తోంది.

ఫ్యూచర్ గ్రూపును రిలయన్స్ రిటైల్ కొనుగోలు చేసిన ఒప్పందాని సవాల్ చేస్తూ అమెజాన్ కోర్టులను ఆశ్రయించిన విషయం తెలిసిందే. మరోవైపు అమెజాన్ కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సిసిఐ) నుంచి దర్యాప్తును ఎదుర్కొంటుంది. విక్రయ పద్దతుల్లో అవకతవకలకు పాల్పొడుతోందనే విమర్శలు ఉన్నాయి. లీగల్ ఖర్చులపై వ్యాఖ్యానించేందుకు అమెజాన్ నిరాకరించింది. అమెజాన్ తన ఆదాయంలో 20 శాతం న్యాయవాదులకే ఖర్చుచేయడం ప్రశ్నార్థకమని ది కాన్ఫిడరేషన్ ఆఫ్ ఆల్ ఇండియా ట్రేడర్స్ (సిఎఐటి) విమర్శించింది. దేశంలో లంచాలివ్వడానికే అమెజాన్, దాని సబ్సిడరీలు వాటి ఆర్థిక వనరుల్ని వినియోగిస్తున్నా యడానికి పెద్ద మొత్తంలో లీగల్ వ్యయాలే నిదర్శనమని సిఎఐటి జాతీయ కార్యదర్శి ప్రవీణ్ ఖండేల్వాల్ ఆరోపించారు. అమెజాన్ న్యాయ ఖర్చులపై సిబిఐ విచారణ జరిపించాలని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్‌కు ఖండేల్వాల్ లేఖ రాశారు. 2018-20లో అమెజాన్‌కు రూ.45వేల కోట్ల రెవెన్యూ వస్తే అందులో రూ.8500 కోట్లు లీగల్ వ్యయాలు ఉండటంపై అనుమానాలు వ్యక్తం చేశారు.

### భారత వృద్ధి అంచనాలకు ఎడిబి కోత

**న్యూఢిల్లీ :** భారత వృద్ధి రేటు అంచనాలకు ఏసియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఎడిబి) కోత పెట్టింది. 2021-22లో భారత జిడిపి పెరుగుదల 10 శాతానికి పరిమితం కావొచ్చని తాజా రిపోర్ట్‌లో పేర్కొంది.

**ఈస్ట్ కోస్ట్ రైల్వే**

ఇ-టెండరు ప్రకటన నెం. ETCPMIVSKP 2021053, తేదీ. 17.09.2021

పని పేరు: విశాఖపట్నం వద్ద రైల్వే ఆస్తులు (నిర్మాణ సంస్థ) యొక్క ప్రస్తుత కట్టడములు/ భవనములు యొక్క మరమ్మతులు, మార్పులు మరియు అప్ కీపింగ్ చేయుట.

సుమారు పని విలువ: ₹ 29.90 లక్షలు, పని పూర్తి చేయు కాలం: 12 నెలలు

టెండరు ముగింపు తేదీ మరియు సమయం: 11.10.2021న 1200 గంటలకు

ఇందుకు సంబంధించి మాన్యువల్ ఆఫర్లు ఇ-టెండర్లకు సంబంధించి పోస్టు / కొరియర్ / ఫ్యాక్స్ లేదా స్వయంగా తమ సంస్థ లెటర్ హెడ్స్ పైన, సకాలంలో అందునట్లు పంపినప్పటికి అంగీకరించబడవు. అట్టి అన్ని మాన్యువల్ ఆఫర్లు చెల్లుబాటు కానివిగా పరిగణించవడతాయి మరియు ఎలాంటి పరిశీలన లేకుండానే తిరస్కరించబడతాయి.

పై ఇ-టెండరుకు సంబంధించిన పూర్తి సమాచారం ఇ-టెండరు డాక్యుమెంట్లతో పాటు http://www.ireps.gov.in వెబ్‌సైట్ నందు లభిస్తాయి.

సూచన: విశ్వసనీయ టెండరుదారులు ఈ టెండరుకు సంబంధించి ఏదైన మార్పులు/సవరణలు కోసం టెండరు ముగింపు తేదీకి 15 (పదిహేను) రోజులు ముందుగా ఈ టెండరును మరొకసారి చూడవలసినదిగా సలహానీయటమైనది.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (Con), భువనేశ్వర్

PR-65/CE/21-22


ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
**రహదారులు మరియు భవనముల విభాగం**
**ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు**

నిట్ నం.69 నుండి 73/2021-22, తేది. 18.9.2021

రూ.68.16 లక్షల మొత్తం కొరకు (ఆర్ & బి) డివిజన్, విశాఖపట్నంలో కల్వర్ట్ పనుల నిర్మాణం (2నంలు), రోడ్ సేఫ్టీ పనులు (1నం) మరియు వైకల్యంగల వ్యక్తుల పనుల కొరకు సులభమైన మార్పిడి (2నంలు) (మొత్తం 5 నంలు) అందించుటకు టెండర్‌లు ఆన్‌లైగా కోరడమైనది. బిడ్‌ల దాఖలు జారీకి తేది: 23.9.2021న @ సా.4గం.ల నుండి 7.10.2021న సా.4గం.ల వరకు. బిడ్‌ల దాఖలకు చివరి తేది: 7.10.2021న సా.4.30గం.ల వరకు. వివరాలకు www.apeprocurement.gov.in వద్ద చూడండి.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, (అర్ & బి), విశాఖపట్నం

DIPR No: 1698/CL/ADVT/1/1/2021-22



### వికలాంగురాలిపై అత్యాచారం కేసులో
## న్యాయం కోరుతూ మహిళల ధర్నా

**ప్రజాశక్తి - జికె.వీధి (విశాఖ)**

విశాఖ జిల్లా సీలేరులో వికలాంగురాలిపై వైసిపి నేత అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపిస్తూ బాధితురాలు బుధవారం పోలీసులకు ఫిర్యాదు చేసింది. బాధితురాలి కథనం ప్రకారం... సీలేరులో శివాలయం వీధికి చెందిన వికలాంగురాలు తల్లి వద్ద ఉంటోంది. ఆమె తమ్ముడికి అనారోగ్యం చేయడంతో తల్లి విజయనగరం వెళ్లింది. ఒంటరిగా ఉన్న వికలాంగురాలిపై వైసిపి సీలేరు మాజీ అధ్యక్షులు నాళ్ల వెంకటరావు అత్యాచారానికి పాల్పడ్డాడనీ. ఈ విషయం ఎవరికి చెప్పినా చంపేస్తానంటూ హెచ్చరించాడని, వాలంటీర్, మహిళా పోలీసు సహాయంతో బాధితురాలు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీసులు నిందితునిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకున్నారు. బాధితురాలిని వైద్యపరీక్షల కోసం విశాఖ కెజిహెచ్‌కు తరలించారు. బాధితురాలికి న్యాయం చేయాలంటూ డ్వాక్రా మహిళలు సీలేరు మార్కెట్ సెంటర్ వద్ద బైఠాయించి ఆందోళన చేపట్టారు. అనంతరం నిందితుడిని కఠినంగా శిక్షించాలని సీలేరు ఎస్ఐ రంజిత్‌కు వినతిపత్రం అందజేశారు.

## బిజెపి నుంచి దేశాన్ని కాపాడుకుందాం

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కృష్ణమూర్తి



జాతాలో మాట్లాడుతున్న కృష్ణమూర్తి

**ప్రజాశక్తి - బెలగాం (విజయనగరం)**

కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఒక్కరూ తిప్పికొట్టాలని, బిజెపి నుంచి దేశాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపైనా ఉందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎం.కృష్ణమూర్తి అన్నారు. ఈ నెల 27న భారత్‌బంద్‌ను విజయ వంతం చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యాన విజయనగరంలో చేపట్టిన జీపుజాతా బుధవారం పార్వతీపురానికి చేరుకుంది. అక్కడ నుంచి మండలంలోని అడ్డాపుశిల, వెంకంపేట, బొండపల్లి, ఎంఆర్‌నగరం, సంగంవలస, గంగాపురం, కవిటిభద్ర తాళ్లబురిడి, పుట్టూరు పెదబొండపల్లి, నర్సిపురం, సీతానగరం, బొబ్బిలి పట్టణాల్లో సాగింది. ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడు తూ కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేక నల్ల చట్టాలు, ప్రభుత్వ సంస్థల ప్రైవేటీకరణను ఉపసంహరించు కోవాలని, కార్మికుల హక్కులు హరించే నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. పేద కుటుంబాలకు ఆర్థిక సాయం కింద రూ.7500 చొప్పున ఆరు నెలలు ఇవ్వాలని, ఉపాధి హామీకి నిధులు పెంచి 200 రోజులు పని దినాలు కల్పించి రూ.600 వేతనం ఇవ్వాలని, పట్టణ ప్రాంతాలకూ వర్తింపజేయాలని, పెట్రోల్, డీజిల్, గ్యాస్ నిత్యావసర వస్తువుల ధరలు తగ్గించాలని, విద్యుత్ భారాలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రెడ్డి వేణు, సిఐటియు జిల్లా అధ్యక్షులు గొర్లె వెంకటరమణ, బికెఎంయు నాయకులు పి.సంగం, నిర్వాసిత సంఘం నాయకులు బంటు దాసు తదితరులు పాల్గొన్నారు.

**ఫారం - బి**
బహిరంగ ప్రకటన
(రెగ్యులేషన్ 12 ఆఫ్ ది ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ (లిక్విడేషన్ ప్రాసెస్) రెగ్యులేషన్స్, 2016 క్రింద)
వేద బయోఫ్యూయల్ లిమిటెడ్ యొక్క స్టేక్‌హోల్డర్స్ శ్రద్ధ కొరకు

| క్ర.సం | సంబంధిత వివరాలు | |
|---|---|---|
| 1. | కార్పోరేట్ రుణగ్రస్తుని పేరు | వేద బయోఫ్యూయల్ లిమిటెడ్ |
| 2. | కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క విలీనం తేది | 30/09/2010 |
| 3. | అధికారం కార్పోరేట్ రుణగ్రస్తుడు క్రింద విలీనం/ నమోదు చేయబడింది | కంపెనీల చట్టం 1956, ఆర్‌ఓసి - విజయవాడ |
| 4. | కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క కార్పోరేట్ ఐడెంటిటీ నంబర్/లిమిటెడ్ లయబిలిటీ ఐడెంటీ నంబర్ | U24100AP2010PLC070652 |
| 5. | కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క నమోదిత కార్యాలయం మరియు ప్రధాన కార్యాలయం (ఏదైనా) యొక్క చిరునామా | నమోదిత కార్యాలయం: ఇ.నం.50-50-15/2, సీతమ్మధార గురుద్వారా వెనుక విశాఖపట్నం, ఆం.ప్ర 530013 ఫ్యాక్టరీ చిరునామా: నడిపల్లి గ్రామం, పూసపాటి రేగ మండలం, విజయనగరం జిల్లా, ఆం.ప్ర. |
| 6. | దివాలా తీర్మానం ప్రక్రియ మూసివేయు తేది | 25/05/2020 |
| 7. | కార్పోరేట్ రుణగ్రస్తుని యొక్క లిక్విడేషన్ మొదలయ్యే తేది | 26/05/2020* |
| 8. | లిక్విడేటర్ పేరు, చిరునామా, ఇమెయిల్ చిరునామా, టెలిఫోన్ నంబర్ మరియు నమోదు సంఖ్య | డా. కె.వి.శ్రీనివాస్ నమోదిత సంఖ్య. ఐబిబిఐ/ఐపిఎ-001/ ఐపి-పి00520/2017-18/10945 |
| 9. | బోర్డ్‌తో నమోదుకాబడిన లిక్విడేటర్ యొక్క చిరునామా మరియు ఇ-మెయిల్ | # 1-8-304 నుండి 307, 4వ అంతస్తు, కమలా టవర్స్, పాటిగడ్డ రోడ్, హైదరాబాద్-500003 ఇమెయిల్- ip_kvs@assetsadvisory.com |
| 10. | లిక్విడేటర్‌తో అనురూప్యత కొరకు ఉపయోగించుటకు చిరునామా మరియు ఇ-మెయిల్ | # ఫ్లాట్ నం.402, 4వ అంతస్తు, "అల్కాజర్ ప్లాజా టవర్స్", బంజారాహిల్స్, రోడ్ నం.1, హైదరాబాద్-500034 ఇమెయిల్- liquidator.vbfl@aaip.co.in ip_kvs@assetsadvisory.com |
| 11. | దావాలు దాఖలు చేయుటకు చివరి తేది | 20/10/2021 |

ఇందుమూలంగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ అమరావతి బెంచ్ వారు నోటీసు ఇవ్వడమేమనగా మే 26, 2020న వేద బయోఫ్యూయల్ లిమిటెడ్ యొక్క లిక్విడేషన్ మొదలవ్వాలని ఆదేశించింది.
తదనంతరం కంపెనీ షేర్‌హోల్డర్ లిక్విడేటర్ నియామకాన్ని సవాలు చేస్తూ గౌరవ ఎన్‌సిఎల్‌టిలో ఒక ఐఎను దాఖలు చేశారు, మరియు గౌరవనీయ ఎన్‌సిఎల్‌టి ఆగస్టు 07, 2021 నాటి ఆర్డర్‌ని అనుసరించింది.
కార్పోరేట్ రుణగ్రహీత లిక్విడేటర్‌గా శ్రీ సిసిర్‌కుమార్ అప్పిలట్ల నియామకం జరిగింది కంపెనీ నాన్-ఎస్ట్/ చట్టవిరుద్ధం మరియు కార్పొరేట్ రుణగ్రహీత కంపెనీ లిక్విడేటర్‌గా శ్రీ సిసిర్‌కుమార్ అప్పిలట్ల నియామకం ఈస్ట్ / చట్టవిరుద్ధం మరియు మొదటినుంచి చట్టబద్ధతలేనిది మరియు 03.09.2021 దీని ఆర్డర్ తేది వైడ్ కొత్త లిక్విడేటర్‌గా దిగువసంతకందారుడు నియమించారు. 20.09.2021న దిగువసంతకందారుని ద్వారా సదరు ఆర్డర్ కాపీ స్వీకరించబడింది.
ఎన్‌ఇఎస్‌ఎల్ పోర్టల్. వెబ్‌సైట్: pda.nesl.co.in ద్వారా లిక్విడేటర్‌కు 20.10.2021న లేదా ఆలోపు రుజువుతో వారి దాఖలు చేయుటకు వేద బయోఫ్యూయల్ లిమిటెడ్ స్టేక్‌హోల్డర్స్‌ను ఇక్కడ పిలువడమైనది.
ఆర్థిక రుణదాతలు కేవలం ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా రుజువుతో వారి దావాలు దాఖలు చేయాలి.
అన్ని ఇతర రుణదాతలు క్లెయిమ్‌లను వ్యక్తిగతంగా, పోస్ట్ ద్వారా లేదా ఎలక్ట్రానిక్ మార్గాల ద్వారా రుజువుతో సమర్పించవచ్చు.
దావాల యొక్క అసత్యపు లేదా తప్పుదారి పట్టించే రుజువులు దాఖలు చేస్తే జరిమానాలు విధించబడతాయి.

తేది: సెప్టెంబర్ 23, 2021
ప్రదేశం: హైదరాబాద్

డా. కె.వి.శ్రీనివాస్
ఐబిబిఐ/ఐపిఎ-001/ఐపి-పి00520/2017-18/10945
వేద బయోఫ్యూయల్ లిమిటెడ్ విషయంలో లిక్విడేటర్

**GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION**
VIZAG ...ahead

'e' Procurement Short Tender Notice No.69/2021-22/SE(P3)/EE(Mech)/ GVMC, Dt:20-09-2021(4th Call)

స్వచ్ఛ ఆంధ్ర / స్వచ్ఛ విశాఖ

| | |
|---|---|
| 01.Number of Works | : 1 No |
| 02.Value of Works (ECV) | : Rs.124.00 Lakhs |
| 03.Down Loading Starting Date | : 21-09-2021 @ 04.00 PM |
| 04.Down Loading Ending Date | : 28-09-2021 @ 04.00 PM |
| 05.Last Date of bid submission | : 28-09-2021 @ 05.00 PM |
| 06.Date of PQ Opening | : 28-09-2021 @ 05.30 PM |
| 07.Date of Commercial Opening | : 04-10-2021 @ 01.30 PM |
| 08.Date of TQ Opening | : 07-10-2021 @ 05.00 PM |

Note: For any other details required in respect of above tender notice, please contact E.E.(Mech) before applying for tender schedules and visit vsp @ www.apeprocurement.gov.in COMMISSIONER, GVMC


స్వచ్ఛ విశాఖ మన లక్ష్యం - స్వచ్ఛ ఆంధ్ర మన గమ్యం

వెలువడినది

**పార్టీలో కేంద్రీకృత ప్రజాస్వామ్యం**

బి.వి.రాఘవులు ముందుమాట
ప్రకాష్ కరత్
లీ షాన్ చీ
సిపిఐ(ఎం) కార్యక్రమం నిబంధనావళి నుండి

వెల : 50/-




ప్రతులకు
**ప్రజాశక్తి బుక్‌హౌస్**
డోర్ నెం.27-1-54, కారల్‌మార్క్స్‌రోడ్, విజయవాడ - 2 , సెల్ : 9490099057

బ్రాంచీలు
విజయనగరం, విశాఖపట్నం, కాకినాడ, ఏలూరు, విజయవాడ, గుంటూరు, ఒంగోలు, నెల్లూరు, తిరుపతి, కర్నూలు, అనంతపురం